నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 06 మార్చి 2025
పేజీలు 8





# కమనీయం గోదారంగనాధుల కళ్యాణం



- హనుమద్,గరుడ వాహనం పై విహరించిన గోదారంగనాధుడు
- అంగరంగ వైభవంగా గోకులం ద్వితీయ వార్షికోత్సవం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర శివార్లలోని గోదా గోకులం ద్వితీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వార్షికోత్సవాల నేపథ్యంలో బుధవారం గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. మిగతా 2లో



హనుమద్, గరుడ వాహనాల పై గోదా గోకులం మాడ వీధుల్లో విహరిస్తున్న రంగనాథ స్వామి

# వైభవంగా ధ్వజారోహణం

➲ దిగువలో ఉత్సవాలకు అంకురార్పణతో శ్రీకారం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం కడ రమణీయంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేకువజామునే ధ్వజస్తంభానికి గరుత్మంతుని చిత్రపటాన్ని ఎగురవేసి ఉత్సవాలకు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవమూర్తులైన శ్రీజ్వాలనరసింహ స్వామి శ్రీదేవి,భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పల్లకిలో కొలువుంచి ఆలయ మడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం భేరి పూజ నిర్వహించారు. రాత్రి సింహ వాహనంపై శ్రీజ్వాల నరసింహస్వామి కొలువుదీరి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

**దిగువ అహోబిలంలో :** దిగువ అహోబిలంలో బుధవారం సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధాన అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా మిగతా 2లో

- తరలించకపోవడంతో తగలబెడుతున్న జనం
- కమ్ముకుంటున్న పొగలు
- చేతులెత్తేసిన కెఎంసి

కర్నూలు నగరంలోని రోడ్లు చెత్తతో నిండిపోతున్నాయి. రోజు ఉత్పత్తి అవుతున్న టన్నుల కొద్ది చెత్తను తరలించడంలో నగరపాలక సంస్థ విఫలమవుతుంది. ఇంటింటి నుండి చెత్త సేకరణ కష్టాల్లో పడింది. చెత్తను తరలించకపోవడంతో ఎక్కడికక్కడ జనం దాన్ని రోడ్లపై వేసి తగలబెడుతున్నారు. దీంతో ఎక్కడ చూసినా పొగలు కమ్ముకుంటున్నాయి. వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో ప్రవేశించే నదుల్లోకి మురుగునీరు కలుపుతున్న కారణంగా నదులు మురుగు కాలువలుగా మారిపోగా, ఇప్పుడు రోడ్లు చెత్తతో నిండిపోయి కనిపిస్తున్నాయి. దీంతో పందులు, కుక్కల బెడద పెరిగిపోతుంది. ప్రధానంగా పెద్ద పెద్ద కాంప్లెక్స్‌ల వద్ద చెత్త రోడ్లపై దర్శనమిస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేసే పరిస్థితి లేకపోవడంతో మురుగు నీరు కదలనంటోంది. ఫలితంగా దోమల బెడద కూడా ఎక్కువగా ఉంది.

కర్నూలు, మేజర్‌న్యూస్ :





# పేరుకుపోతున్న చెత్త..

# వ్యాపిస్తున్న దుర్గంధం

2లో



# సిబ్బంది నిర్లక్ష్యం.. ప్రజల ఇబ్బందులు

- చెత్తగా మారుతున్న ఉత్తమ పంచాయతీ..!!
- పట్టణంలో లోపించిన పారిశుద్ధ్య పనులు
- మేస్త్రీ లేక నత్తనడక పారిశుద్ధ్య పనులు
- గతంలో ఉత్తమ పంచాయతీ.. ప్రస్తుతం చెత్త పంచాయతీ అంటున్న ప్రజలు



**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :** ఒకప్పుడు ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు తెచ్చుకున్న వెల్దుర్తి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో చెత్తగా మారుతుందని పలువురు పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలో సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో పారిశుద్ధ్యం లోపించి పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సన్నివేశాలు,ప్రజా సమస్యలు తీరక ,అధికారులు పట్టించుకోక ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్న పరిస్థితులు లేకపోలేదు.. వివరాల్లోకి వెళితే.. వెల్దుర్తి పట్టణంలో సచివాలయం-3 పరిధిలో పారిశుద్ధ్య పనులు చేయక చెత్త చెదారం,ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ పడితే అక్కడ కుప్పలు కుప్పలుగా మిగతా 2లో

# కేసీ ఆయకట్టు సాగులో ఉన్న పంటలను కాపాడుదాం



మంత్రి నిమ్మలతో చర్చిస్తున్న మంత్రి ఫరూక్

▪ మంత్రి నిమ్మల,సీఎస్‌తో మంత్రి ఫరూక్ భేటీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు - కడప కెనాల్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టతామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మిగతా 2లో

# 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్,అధికారులు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం మిగతా 2లో

సూర్య

గురువారం | 06 మార్చి 2025

# కమనీయం గోదారంగనాధుల కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. బుధవారం గోదా రంగనాధులు హనుమద్ వాహనంపై విహరించారు. అలాగే సాయంకాలం ఆలయ మాడ వీధుల్లో గరుడ వాహనంపై స్వామి వారు ఊరేగారు. జై శ్రీమన్నారాయణ అంటూ భక్తులు స్వామి వారిని కీర్తించిన భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగితేలారు. మరో రెండు రోజుల పాటు వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. గోకులంలో కొంత కాలంగా నిత్య కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నిత్య కళ్యాణం నిర్వహించే ఆలయాలు రాయలసీమలో తిరుమల తర్వాత ఇదే కావడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో నిత్య కళ్యాణోత్సవం నిర్వహించే ఆలయాల్లో తిరుమల తర్వాత కర్నూలు నగరంలోని గోదాగోకులమేనని నిర్వాహకులు తెలిపారు.

# సిబ్బంది నిర్లక్ష్యం.. ప్రజల ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)




కనబడుతున్నాయని, పేర్కొపోయిన చత్త అంతా డోన్..కర్నూల్ రహదారి పైకి వచ్చి వాహనదారుల పై పడడం తో ఇబ్బందులకు గురి అవుతున్నా మని పలువురు వాహనదారులు బాహటంగానే తెల్పుతున్నారు.అలాగే పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు చేయకపోవడం తో వారితో పనులు చేయించు వారు లేకపోవడంతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటున్నట్లు పలువురు తెల్పుతున్నారు. గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేయడానికి సుమారు 20 మంది ఒప్పంద కార్మికులు మూడు ట్రాక్టర్లు మరియు స్వచ్ఛ భారత్ కార్మికులు ఉన్నారు. అయిన ప్రధాన రహదారులలో తప్ప పట్టణంలో ఎక్కడ చూసిన చెత్త చెదారం కసువు నిండి దిబ్బలు గా ఉంటున్నాయి. పంచాయతీకి రెగ్యులర్ మేస్త్రీ లేక సిబ్బంది పై పర్యవేక్షణ లేక ఎవరు ఎక్కడ పని చేస్తున్నారో అంతు బట్టని పరిస్థితి పంచాయతీలో నెలకొందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. పంచాయతీలో 20 మందికి పైగా ఒప్పంద కార్మికులు మరియు స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని సిబ్బందితో పని చేయించడానికి మేస్త్రీ లేక పోవడంతో పట్టణంలో పాలన అంతా అస్తవ్యస్తంగా మారిందని చెప్పవచ్చు. అలాగే ఇక పంచాయతీలో ఏ పని కావాలన్న ఏ ధృవ పత్రాలు కావాలన్న రోజుల పాటు పంచాయతీ కార్యాలయం చుట్టూ ప్రదీక్షణలు చేయవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. గతంలో ఏ పని కోసం వెళ్లిన గంటల్లో అధికారులు సిబ్బంది పనులు చేసే వారని ఆ అధికారులు బదిలీ అయ్యాక వెల్దుర్తి పట్టణంలో పాలన అంతా అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. గత 2014 -2019 ప్రభుత్వ హయాంలో అప్పటి సర్పంచ్ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీ అవార్డు పొందిన వెల్దుర్తి పంచా 0యతీ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అన్ని రంగాల్లో చెత్త పంచాయతీ గా మారిందని పలువురు పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు పొందిన వెల్దుర్తి గ్రామ పంచాయతీ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఉత్తమ గ్రామ పంచాయతీని ఉత్తమ పంచాయతీగా ఉండేలా చూడాలని..చెత్తగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కేసీ ఆయకట్టు సాగులో ఉన్న పంటలను కాపాడుదాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్‌లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేశారు. పంటలన్ని ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయి. అయితే కేసీకెనాల్‌కు సాగునీటి విడుదలను అధికార యంత్రాంగం నిలిపి వేసింది. దీంతో పంటలు సాగు చేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న విషయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, కార్యదర్శి రామసుందర్‌రెడ్డి, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావులకు మంత్రి ఫరూక్ వివరించారు. బుధవారం మంత్రి నిమ్మల క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రైతుల పరిస్థితిని సమగ్రంగా మంత్రి ఫరూక్ వివరించారు. ఆయకట్టులో పంటల పరిస్థితి, నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. కేసీ కింద ఉన్న ఆయకట్టులో పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పరూక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టులో సాగు చేసిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

# విద్యార్థినీలకు చిత్రలేఖనం పోటీలు


పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా బుధవారం జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్ల ఆద్వర్యం లో బుధవారం కళాశాల,పాఠశాల విద్యార్థినీలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నగరంలోని మహిళా పిఎస్ పోలీసులు సెయింట్ జోసఫ్ కళాశాల విద్యార్థినీలకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. మహిళా చట్టాలు,ఫోక్సో యాక్ట్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎల్లవేళల పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

# పేరుకుపోతున్న చెత్త ..వ్యాపిస్తున్న దుర్గంధం

(మొదటి పేజీ తరువాయి)




నగరంలో ప్రతి రోజూ టన్నుల కొద్ది చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో ప్లాస్టిక్ కవర్ల వినియోగమే ఎక్కువననడంలో ఎలాంటి సందేహం లేదు. ప్లాస్టిక్ నియంత్రణలో కూడా కెఎంసి చేతులెత్తేసింది. నగరంలో ఎక్కడ చూసినా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్న తీరు కెఎంసి దీన్ని ఎంతలా నియంత్రిస్తోందన్నది స్పష్టం చేస్తోంది. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెత్త సేకరణకు గత ప్రభుత్వం వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలను రద్దు చేసిన విషయం తెలిసిందే. వీధుల్లో ఇంటింటి నుండి చెత్త సేకరణకు వినియోగించి ఆటోలు రోడ్లెక్కకపోవడంతో తోపుడు బండ్లపై మునిసిపల్ కార్మికులు చెత్తను సేకరిస్తున్నారు. ఇది కార్మికులకు కూడా భారంగా మారింది. రోజు విడిచి రోజు చెత్త సేకరణ జరుగుతోన్న కారణంగా ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను మెల్లగా వీధి మూలల్లో వేసేస్తున్నారు. ఫలితంగా రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త కనిపిస్తోంది. ఇక కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్ల నుండి చెత్త నేరుగా హంద్రీ, వక్కెర, తుంగభద్ర నదుల్లోకి చేరిపోతోంది. ఇప్పటికే మురుగు నీటితో కలుషితమైన నదులు చెత్తతో నిండిపోయి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. చెత్త వీధి మూలలకు చేరుతున్న ఫలితంగా పందుల విహారం కూడా పెరిగిపోయింది. కర్నూలు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్న నేపథ్యంలో నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని, స్మార్ట్ సిటీగా చేసేందుకు ప్రతిపాదనలు చేస్తే నిధులు తెప్పిస్తామని రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ అధికారులకు చెబుతున్నా చెత్త సేకరణలోనే కెఎంసి అధికారులు విఫలమవుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కర్నూలు ప్రజలు ముక్కు మూసుకుని బ్రతకాల్సి వస్తుంది.

# వైభవంగా ధ్వజారోహణం

(మొదటి పేజీ తరువాయి)



ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వక్సేనునిప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు.అనంతరం ఆలయం వెలుపల ఉన్న మండపం వద్దకు విశ్వక్సేనుని ఊరేగింపుగా తీసుకొని వచ్చి మండపంలో ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు ఎదురుగా ఉన్న విశ్వక్సేనునికొలిచిహారతి అందజేశారు. అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మహాసంకల్పం, శుద్ధ పుణ్యాహావాచన కార్యక్రమాలను నిర్వహించారు.ప్రత్యేక పూజ ల అనంతరం మండపంలోని మట్టిని సేకరించి ఆలయ అర్చకులు వేదపండితులు పాలికలతో నవధాన్యములు కలిపి పూజలు నిర్వహించారు.



**నేడు అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో గురువారం ఉత్సవ మూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామి హంస వాహనంపై కొలువుదీరనున్నారు. రాత్రి సూర్యప్రభ వాహనంపై స్వామి ఊరేగ నున్నారు. దిగువ అహోబిలంలో ఉదయం అహోబిలం మఠం 46వ పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో ఉత్సవ ధ్వజారోహణ కార్యక్రమం జరగనుంది.సాయంత్రం భేరి పూజ అనంతరం ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి సింహ వాహనంపై కొలువుదీరి ఆలయ మాడవీధుల గుండాఊరేగనున్నారు.ఈఉత్సవాలుశ్రీకార్యం,అహోబిలం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణిందర్ /అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

# 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సంధ్యారాణి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, భద్రతా,రక్షణ, గౌరవం తెలియజేస్తూ అన్ని శాఖల సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, మహిళా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**మహిళ సాధికారతను చాటేలా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ :**

మహిళా సాధికారతను చాటాలే మహి ళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను నిర్వహించాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా శాఖలు కీలకపాత్ర పోషించాలన్నారు. మహిలా సంఘాల్లో విజయవంతంగా వ్యాపారాలు చేస్తున్న వారిని,పారిశ్రామిక వేత్తలు తదితరులను ఈ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. ఆయా రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను ఆహ్వానించి సన్మానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారని సిఎం సందేశం లైవ్ కార్యక్రమాన్ని వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా,డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల,మెప్మా పిడి నాగ శివలీల, డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, ఎల్‌డిఎం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను కాపాడేందుకే టీకాలు- ఉపసంచాలకులు రమణయ్య

**చాగలమర్రి , మేజర్ న్యూస్:** పశు సంపదను కాపాడేందుకే గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నామని ఆళ్ళగడ్డ డివిజన్ పశు సంవర్ధశాఖ ఉపసంచాలకులు రమణయ్య తెలియజేసారు.బుధవారం మండలంలోని ముత్యాలపాడు తాండా గ్రామంలో జరుగుతున్న గాలికుంటు నివారణ టీకా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 4 నెలల వయస్సు పైబడిన అన్ని రకాల పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.ఆళ్ళగడ్డ డివిజన్ పరధిలోని 12 మండలాల్లో సుమారు లక్ష దాకా పశువులు ఉన్నాయన్నారు.చాగలమర్రి మండలంలో సుమారు 10 వేల పశువులు ఉన్నాయని,వాటిలో ఇప్పటి వరకు రెండు వేల పశువులకు ఈ టీకాలు వేసామన్నారు.పాడి రైతులు గాలికుంటు నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల పశు వైద్యాధికారి సాయిబాబా,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.


టీకా కార్యక్రమాన్ని పరిశీలిసున్న డీడీ

## కేసీ కెనాల్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి

# రైతులను ఆదుకోవాలి



కేసీ కెనాల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :కేసీ కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నంద్యాల కేసీ కెనాల్ కార్యాలయం వద్ద రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి బుధవారం ధర్నా నిర్వహించారు. కేసీ కెనాల్ ఆయకట్టులో సుమారు 70వేల ఎకరాలు రబీ పంట కొనసాగుతోంది. ఈ పంటలకు ఏప్రిల్ 30వ తేదీ వరకు నీరు అందించాల్సిన అవసరం ఉంది. కాని అర్థాంతరంగా కేసీ కాలువలో నీటి విడుదలను ప్రభుత్వం నిలుపుదల చేయడం వలన పంటలు ఎండిపోవడం రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈసంవత్సరంలో సుమారుగా 120రోజులు కృష్ణా, తుంగభద్ర నదులు ప్రవహించి 1562 టిఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా చేరినప్పటికీ అర్థాంతరంగా నీటి విడుదలను ఎందుకు ఆపారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం వర్షాలు తక్కువగా పడడంతో రిజర్వాయర్‌కు చాలా తక్కువ నీరు చేరినప్పటికీ రబీ పంటలు పూర్తి అయ్యే వరకు నీటిని అందించిన విషయాన్ని రైతులు గుర్తు చేశారు. ధర్నా అనంతరం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి కెసీ కెనాల్ ఎగ్జిక్యూటివ్ అధికారికి ఫోన్ ద్వారా మాట్లాడుతూ రబీ పంటలను దృష్టిలో ఉంచుకుని నీరు విడుదల చేయకపోతే తీవ్రంగా నష్టపోయే అంశాన్ని పరిగణలోకి తీసుకుని తక్షణమే కేసీ కెనాల్‌లో నీటి విడుదలను పునరుద్ధరించి ఏప్రిల్ 30వ తేదీ వరకు కొనసాగేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. దీనిపై అధికారి స్పందిస్తూ తాను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళతానని దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారన్నారు. అనంతరం కేసీ కెనాల్ సూపరింటెండెంట్ కు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో చిన్న రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలో వివిధ మండలాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సౌదర్‌దిన్నెలో పొలం పిలుస్తోంది




**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్** : మండలంలోని సౌదర్‌దిన్నె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తొలకరి వానలు పడిన వెంటనే రబీ శనగ కంటే ముందు మినుము, పెసర, కొర్ర లాంటి స్వల్పకాలిక పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని అన్నారు. దీని వల్ల రెండవ పంటకు దిగుబడులు తగ్గవని అన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు వెంటనే నమోదు చేయాలని అన్నారు. అనంతరం ఎరువులు, పురుగుల మందుల షాపులను తనిఖీ చేసి రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని, అధిక ధరలకు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, కోవెలకుంట్ల సహాయ సంచాలకులు సుధాకర్, ఏవో నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ ప్రతి ఒక్కరికీ ముఖ్యమైనది

### –ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ



చిన్నారితో మాట్లాడుతున్న ఎంపీపీ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్** : స్థానిక నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఈసీ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. అంగన్‌వాడీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వారి పిల్లలకు విద్యార్థి దశలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటి పరిష్కార మార్గాలు తెలియజేశారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి చిన్నారులతో అభినయ గేయాలు, అంకెలు, ఆంగ్ల మాల అక్షరాల గురించి వారి విద్యాభివృద్ధిని పరిశీలించారు. చిన్నారులు చేసిన గేయాలు అందరినీ అకట్టుకున్నాయి. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, నేటి సమాజంలో ఉన్న అబద్రతా భావం కారణంగా కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు బాల్య వివాహాలకు మొగ్గు చూపుతున్నారని మహిళా పోలీస్ సరస్వతి అన్నారు. ఇలాంటి వారికి కౌన్సిలింగ్ ఇప్పించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదాం, పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, అంగన్‌వాడీ నాల్గు కేంద్రాల నిర్వాహకులు రాజేశ్వరమ్మ, ఫక్రుర్‌బీ, ఉషా, గురులక్ష్మి, కాశీంబీ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన మహిళలందరికీ రుణాలు మంజూరు




**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్** : పొదుపు లక్ష్మిలో ఉంటూ అర్హులైన మహిళలందరికీ రుణాలు అందించడం జరుగుతుందని లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రవీందర్ అన్నారు. బుధవారం కోవెలకుంట్లలోని వెలుగు కార్యాలయంలో జాయింట్ మండల లెవెల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ వివిధ కార్పోరేషన్లకు, వెలుగుకు సంబంధించిన టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. బ్యాంక్ మేనేజర్లు ఖాతాదారులకు అన్ని అర్హతలు ఉంటే లోన్లు సరైన సమయంలో మంజూరు చేయాలని కోరారు. ఆయా మండల కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు బ్యాంకులకు అందించి వీలైనంత త్వరగా లబ్ధిదారులకు రుణాలు అందించాలని అన్నారు. నంద్యాల జిల్లాలో మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కోవెలకుంట్ల ఏరియా కోఆర్డినేటర్ గురుస్వామి, ఏపీఎం శేఖర్, ఎంపీడీవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులను ప్రొత్సహిద్దాం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : స్వతంత్రంగా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులను ప్రొత్సహించాలని జమాతే ఇస్లామిక్ అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్ అన్నారు. బుధవారం ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో చెరుకు రసం బండిని అబ్దుల్ సమ్మద్ ప్రారంభించారు. యువత బలాద్దూర్‌గా తిరుగుతూ తల్లి, తండ్రుల సంపాదనపై ఆధారపడి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్న వారికి మహబూబ్ ఆదర్శమని అన్నారు. సొంతంగా వ్యాపారం చేసుకోవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. మంచి వాలెంటర్‌గా, సామాజిక కార్యకర్తగా, రక్తదాతగా మహబూబ్ నిలిచారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతనిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

## మా రైతులను ప్రభుత్వం

# ఆదుకోవాలి

### – కౌన్సిలర్ లలితమ్మ

**ఆదోని, మేజర్ న్యూస్** : పట్టణంలోని 35వ వార్డులోని అమరావతి నగర్ కాలనీ హనుమంతు, కోదండ అనే రైతులకు సంబంధించిన నాలుగు గడ్డి వాములు అగ్ని ఆహుతై పూర్తిగా కాలిపోయినట్లు వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ, గత మూడు రోజులుగా మా వార్డు పరిధిలో రెండు సార్లు అగ్ని ప్రమాదాలు సంభవించడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల మేత నష్టపోయిన రైతులందరూ కూడ బర్రె పాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలని, వారు అప్పులు చేసుకొని వాములు వేసుకున్న పశువుల మేత అగ్నిప్రమాదంలో కోల్పోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చిన్న, రాజా, మధు, పరుశురాంతోపాటు రైతులు హనుమంతు, కోదండ, మధు, పరుశురాంలు ఉన్నారు.

## వాము క్వింటాల ధర రూ.26,311లు

**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పంట ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. వాము క్వింటాలు ధర రూ. 26311లు పలికింది. వాము 326 లాట్లు రాగా 2215 సంచలు మార్కెట్‌కు రైతులు తీసుకొని వచ్చారు. వేరుశనగ కాయలు క్వింటం ధర రూ. 6320లు వచ్చింది. వేరుశనగ కాయలు 100లాట్లు రాగా 268సంచులు వచ్చాయి. వేరుశనగ కాయలు కనిష్ట ధర క్వింటం రూ. 3410లు కాగా మధ్యస్థ ధర రూ. 5310లు పలికింది. ఎండు మిరపకాయలు క్వింటం ధర రూ. 13,129లు పలికింది. రైతులు ఎంతో కష్టపడి పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది.

## కబడ్డీ విజేత కొంతలపాడు జట్టు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఓర్వకల్లులో వెలసిన హజరత్ సయ్యద్ సుల్తాన్ మహమ్మద్ ఖాద్రీ స్వామి ఉరుసు సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో విజేతగా ఎన్ కొంతలపాడు జట్టు నిలిచింది. పోటీలలో గెలిచిన విజేతలకు వరుసగా రూ. 1500, రూ. 10వేలు, రూ. 5వేలు, రూ. 3వేలు నగదును నిర్వాహకులు అందచేశారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి

### – అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్


ధర్నా చేస్తున్న నాయకులు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుత బుధవారం కర్నూలు నగరంలోని సుందరయ్య సర్కిల్ వద్ద అఖిల భారత రైతు సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు,జిల్లా కార్యదర్శి రామకృష్ణలు మాట్లాడారు. 2012నుంచి అనేక ఉద్యమాలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండ రైతులను రోడ్డుపాలు చేస్తుందన్నారు. పంటపొలాలకు స్మార్ట్ మీటర్లు పెట్టడం ద్వారా రైతులకు మరింత భారమవుతుందని ప్రభుత్వం పునరాలోచించి వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రైతుల ఖాతాల్లో రూ. 20వేలు జమ చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన అనంతరం రైతులకు మాయమాటలు చెప్పి పథకానికి పంగనామం పెట్టేలా చూస్తున్నారన్నారు. రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గూళ్యం గాదిలింగేశ్వర స్వామిని దర్శించుకున్న వైకుంఠం శివ ప్రసాద్


గూళ్యంలో టీడీపి నాయకులు వైకుంఠం శివప్రసాద్

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండలం గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీగాదిలింగేశ్వర స్వామి ని టీడీపి నాయకులు మాజీ సొసైటీ ఛైర్మెన్ కురువ ప్రకాష్ ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్,మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, రహమాన్ లు గాదిలింగేశ్వర స్వామిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కర్ణాటక,ఆంధ్ర ప్రజల ఆరాధ్య దేవుడుగా నిలిచిన గాదిలింగేశ్వర స్వామి పూర్వకాలంలో తన మహిమాలతో ప్రత్యేకతను చతుకున్నారని అన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు రాఘవేంద్ర,శ్రీధర్, మారుతి,శీనప్ప,అట్టలేకల్ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## గూళ్యం వసంతోత్సవంలో కళశాలతో ఊరేగింపు


గూళ్యం లో కళాశాల తో ఊరేగింపు చేపట్టిన మహిళలు,

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీ శరణ గాది లింగేశ్వర స్వామి రథోత్సవం పూర్ణ ఆహుతి అనంతరం మరుసటి రోజు గ్రామంలో మహిళ లు కళశాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగుతూ వసంతోత్సవం నిర్వహించారు. మహి ళలు, బాలికలు కళశాలు చేపట్టడం స్వామి వారికి గ్రామంలో ఉన్న మహిళలు ప్రతి ఇంటి నుండి మంగళ వాయిద్యాల తో వెళ్లి పూజలు చేసి వసంతోత్సవం ముందుగా నిర్వహించారు.

## ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ జొన్న పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ, దిగుబడి చర్యలను వివరించారు. ప్రతి రైతు ఈ క్రాస్ బుకింగ్ చేసుకున్నా కూడా ఇకేవైసీ చేయించుకోవాలని రైతులను కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం 1బి, ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందితో నమోదు చేయించుకోవాలన్నారు. ఇది చేయించుకుంటేనే రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడిలు, రాయితీలు అందుతాయని, మీరు కూడా ఇతర రైతులకు తెలపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది బాబు, రైతులు పాల్గొన్నారు.

సూర్య



# ఆర్‌యూ అభివృద్ధికి కృషి చేయండి

**– ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను కలిసిన జేఏసి నేతలు**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి అధిక నిధులను కేటాయిం చాలని కోరుతూ బుధవా రం రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసి నాయకుల ఆద్వర్యంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తిని కలిసి వినతిపత్రాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప,బిసి విద్యార్థి సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సూర్య ప్రకాష్‌లు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులకు టైం స్కేల్‌ను వర్తింప చేయాలని, వారికి జీతాలు పెంచాలని కోరారు. నిబంధనలు పాటించని ప్రైవేటు బిఈడి కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# క్రిటికల్ కేర్ యూనిట్ పనులు త్వరగా పూర్తి చేయాలి



సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నిర్మాణ దశలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రభుత్వ వైద్యశాల న్యూ డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో నిర్మాణ దశలో ఉన్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను పరిశీలించేందుకు ఆయా విభాగపు హెచ్‌ఓడిలతో కలిసి జనరల్ సర్జరీ,అనస్తీసియా, జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ తదితర విబాగపు వైద్యులు, ఇంజనీర్లతో కలిసి సందర్శించారు. అనంతరం బిల్డింగ్ మాస్టర్ ప్లాన్,కన్‌స్ట్రక్షన్ వర్క్‌మరియు పలు అంశాలకు సంబంధించిన ఇంజనీర్లతో ఆరా తీశారు. నిర్మాణ దశలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతుందని సంబంధిత ఇంజనీర్లను అడిగారు, త్వరగా పూర్తయ్యేల చూడాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి



సిబ్బందితో సమావేశం నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారిణి పిఎల్ వరలక్ష్మి

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** రైతులందరు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించేలా పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ కెఏపి చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారిణి పిఎల్ వరలక్ష్మి తెలిపారు. బుధవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యస్ చంద్రశేఖర్ అధ్యక్షతన కర్నూలులో మద్దూరునగర్ ప్రకృతి వ్యవసాయ సమావేశపు హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టులో ఉన్న సిబ్బంది నైపుణ్య,శక్తి సామర్థ్యాలను పెంపుదలకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు, ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను రూపొందించుకుంటూ గ్రామంలో నిరుపేద,పేద కుటుంబాలకు కావాల్సిన వ్యవసాయ జీవనోపాధి ప్రణాళికలు చేసుకోవడానికి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. సిబ్బంది అందరు ప్రకృతి వ్యవసాయంపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. డిఎల్‌ఎంపి లక్ష్మయ్య,ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, ఎంఎంటిఎల్ వంశీకృష్ణ, అప్ లావణ్య, నాచురల్ ఫామింగ్ అసోసియేట్స్ మల్లికార్జున,ఆసిద్,జగదీష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయం

# కుందూ వంతెన..!



- ప్రమాదాలు జరుగుతున్నా మారని అధికారుల తీరు
- మండల కేంద్రమైన బండిఆత్మకూరులో ఈ దుస్థితి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన బండిఆత్మకూరు బస్టాండ్ సమీపంలో గల కుందూనదిపై ఉన్న వంతెనకు రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికే చాలా సార్లు అదుపు తప్పి కుందూ నదిలో పడిన సంఘట నలు చాలానే ఉన్నాయి. అదృష్టవ శాత్తు ప్రాణ నష్టం జరగలేదు. కానీ ప్రమాదాలు జరగకుం డా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రమాదాలు జరుగుతున్నా అధికారుల తీరు మారడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వంతెనపై ప్రతి రోజు కొన్ని వందల మంది బాటాసారులు, పాఠశాల వ్యాన్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఈ వంతెనపైన ప్రభుత్వ శాఖల అదికారుల వాహనాలు రాకపోకలు సాగుతుంటారు. అంతే కాకుండా ఈ వంతెనపై నుంచి కాకనూరు,బండిఆత్మకూరు, యర్రగుంట్ల, కరిమద్దెల, తదితర గ్రామాల ప్రజలందరూ రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వంతెన దగ్గరకు వచ్చే సరికి ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వంతెన దాటాల్సి వస్తోంది. ఈ వంతెనకు రక్షణ గోడ లేకపోవడంతో వంతెనపై నుంచి కిందకు చూస్తే కళ్లు తిరుగుతాయి. ప్రమాదమని తెలిసినా రాకపోకలు చేయడానికి తప్పడం లేదు. వంతెనకు రక్షణ గోడ నిర్మించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కుందూనది వంతెనపైన రక్షణ గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# చెత్త సేకరణ.. గ్రామ పరిశుభ్రతకు తోడ్పాటు

- పొడి చెత్తను అమ్మడంతో పంచాయతీకి ఆదాయం
- తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారీ
- డీఎల్‌పిఓ నూర్జహాన్

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** చెత్త సేకరణ వలన గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడుతాయని డిఎల్‌పిఓ నూర్జాహాన్ తెలిపారు. బుధవారం మండల పరిదిలోని పెద్దహరివాణం ఘణ వ్యర్థాల నిర్వాహణ కేంద్రం (ఎస్‌డబ్ల్యూపిసి)లో ఆదోని, కౌతాళం పంచాయతీ కార్యదర్శులకు, ఈఓఆర్‌డిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహంచారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ, గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం వలన గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, దీంతో పొడిచెత్తను అమ్మడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని, తడిచెత్తతో వర్మీకంపోస్టు తయారు చేసి రైతులకు అందిస్తామన్నారు. ప్రజలు కూడ ప్రతి రోజు తమ ఇంటి వద్దకు వచ్చే అధిక రాయభారాలకు చెత్త సేకరణ వ్యక్తులు తడి పొడి చెత్తను వేర్వేరుగా అందించాలన్నారు. ఈ విధంగా పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించాలని మండలంలో ఇప్పటికే 23 గ్రామాల్లో ఎస్‌డబ్ల్యూ షెడ్లను నిర్మించామని, మరో 17 నిర్మాణంలో ఉన్నాయని, వీటిని కూడ త్వరలో నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఈఓపిఆర్‌డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్‌పిఓ

# ఏఎస్‌ఐపై దాడి చేసిన నిందితులు అరెస్టు



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏఎస్ఐ మాధవరెడ్డిపై దాడి చేసిన కేసులో నలుగురు నింధితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పి శేషయ్య తెలిపారు. గత నెల 27వ తేదీన చెక్‌పోస్టు వద్ద ఉన్న ఓ చికెన్ షాపు వద్ద ఆకతాయిలు గొడవ పడుతుండగా మందలించిన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ మాధవరెడ్డిపై దాడి జరిగింది. ఆ దాడిలో గాయపడిన మాధవరెడ్డిని ఆసుపత్రికి తరలించిన అనంతరం ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరానికి చెందిన బళ్లారి చౌరస్తాకు చెందిన బి పుల్లయ్య, ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన వై యశ్వంత్ ఆచారి, గీతాముఖర్జీ నగర్‌కు చెందిన ఎస్ సాయి, తెలంగాణ రాష్ట్రం వడ్డేపల్లి గ్రామానికి చెందిన జి నవీన్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం నంద్యాల చెక్‌పోస్టు వద్దనున్న అరుంధతినగర్ ప్రాంతంలో నింధితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభం



**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ సుల్తాన్ మహమ్మద్ షాద్ ఖాద్రి స్వామి ఉరుసు సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఎస్ఐ సునీల్ కుమార్, టిడిపి నాయకులు జీకె అల్లా బాబులు బుధవారం ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు వరుసగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000లు నగదును అందచేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువులు నజీరుల్లా షా ఖాద్రి,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌లో సమస్య గుర్తిస్తే చర్యలు తప్పవు – ఎంపీడీవో గోపికృష్ణ



మాట్లాడుతున్న ఎంపీడీవో గోపికృష్ణ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌లలో నుంచి వచ్చే త్రాగునీటిలో ఏదైనా సమస్య అని తెలిస్తే ఆ వాటర్ ప్లాంట్‌పై, యాజమాన్యం పై చర్యలు తప్పవని ఎంపీడీవో గోపికృష్ణ బుధవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని 11 గ్రామ పంచాయతీల్లో 18 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 18 వాటర్ ప్లాంట్ల నుంచి బాటిళ్ళలో శాంపిల్స్ సేకరించి కర్నూలు జిల్లాలోని బయో ల్యాబ్‌కు పంపుతున్నామని ఆత్మకూరులో ఒక వాటర్ ప్లాంట్‌లో చెడు బ్యాక్టీరియాను గుర్తించినట్లు తెలిసిందని, అది దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాల్లో శాంపిల్స్ సేకరించినట్లు ఆయన తెలిపారు. వచ్చిన నివేదికను ఆర్డీవోకు అందజేస్తామన్నారు. తదుపరి చర్యలు ఆర్డీవో ద్వారా తీసుకొని వాటర్ ప్లాంట్‌లో చెడు బ్యాక్టీరి యా వచ్చినట్లు తెలిస్తే వాటర్ ప్లాంట్, యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవన్నారు.



మినరల్ వాటర్ ప్లాంట్లలోని నీటి నమూనాలు

# పంటల కొనుగోలులో దళారుల దోపిడిని అరికట్టండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పంటల కొనుగోలులో దళారుల దోపిడిని అరికట్టాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నిరసన, ధర్నా చేపట్టారు. దేశ ప్రధాని రైతులకు అవసరమైన మద్దతు ధర చట్టాన్ని అమలు చేస్తానని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి అమలు చేయకపోవడం రైతుల యందు వారి చిత్తశుద్ధి ఇట్లే అర్థమవుతుందని వారు అన్నారు. వరి ధాన్యం పండించిన రైతుకు బస్తాకు రూ.1000 నష్టం వస్తుందని అన్నారు. మిర్చీ రైతులకు రూ.21 వేల నుంచి రూ.10 వేలకు పడిపోవడంతో క్వింటాకు రూ.11 వేలు నష్టపోతున్నారని అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైఎన్ రెడ్డి

మార్క్‌ఫెడ్ ధర కందులు, జొన్నలు, మినుములు, మొక్కజొన్నలు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ చెప్పినా ఆచరణ యోగ్యం లేదని అన్నారు. దీని వల్ల దళారుల చేతుల్లో రైతులు నష్టపోతున్నారని అన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర, మద్దతు ధరలు అమలు చేసేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్ర ధర్నాల్లో రైతులందరూ పాల్గొనాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌కుమార్, రాజశేఖర్, రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షులు వైఎన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆళ్లపాటి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

– టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కృష్ణా,గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన టిడిపి పార్టీకి చెందిన ఆళ్లపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కూడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మిత్ర ధర్మం పాటిస్తూ కొన్ని స్థానాలను కూటమి పార్టీలకు కేటాయించిన నేపథ్యంలో సీటు కోల్పోయిన ఆళ్లపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. ఆయన గెలుపుకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్‌లు కార్యకర్తలను సన్నద్ధం చేసి కృషి చేసి ఘనవిజయం సాధించారన్నారు. ఆళ్లపాటి గెలుపుకు సహకరించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ,బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గోకులం షెడ్డును పరిశీలించిన డ్వామా పీడీ



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** జిల్లా డ్వామా పీడీ వెంకటసుబ్బయ్య బోడెమ్మనూరు గ్రామంలోని శ్రీనివాసరెడ్డి అనే రైతు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును బుధవారం సందర్శించారు. మండలంలో వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 18 మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 480 ఇంకుడు గుంతలను పూర్తి చేయాలని, 1300 మంది ఉపాది కూలీలు వచ్చేలా మండలానికి లక్ష్యాన్ని నిర్దేశించామని, ప్రస్తుతం 760 మంది మాత్రమే పనులు చేస్తున్నారని అన్నారు. వీరి సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఏపీవో రవిప్రకాష్‌ను ఆదేశించారు. వీరి వెంట సీసీ షరీఫ్‌బాషా, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారావు పాల్గొన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, ఐమర్స్ సంస్థ ఒప్పందం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, విజయవాడకు చెందిన ఐమర్స్ సంస్థ మధ్య అండర్ స్టాండింగ్ ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈమేరకు ఒప్పంద పత్రాన్ని అందుకున్న అనంతరం మాట్లాడుతూ ఈఎంఓయు ద్వారా ఐమర్స్ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీస్‌కు సంబంధించిన వివిధ రకములైన వర్క్‌షాప్‌లు, సెమినార్లు, అన్ని రకాలైన ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులు ఇంటర్నెట్‌షిప్స్ చేయవచ్చన్నారు. ఐమర్స్ సంస్థ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న సాయి సతీష్ మాట్లాడుతూ శాంతిరాంఇంజనీరింగ్ కళాశాలతో ఎంఓయూ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన సంస్థలో పనిచేసే ఎంతో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా ఏఐఎంఎల్‌కు సంబంధించిన లేటెస్ట్ టెక్నాలజీస్‌లో పిల్లలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.



## ఎవిఆర్ ప్రైవేట్ పాఠశాలకు నిబంధనలు వర్తించవా…?

– అర్హత లేని ఉపాధ్యాయుతో విద్యాబోధన .. పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో ఉన్న ఏవిఆర్ ప్రైవేట్ పాఠశాలకు, యజమాన్యానికి నిబంధనలు వర్తించవా అని ప్రజలు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. ఏవిఆర్ పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు దాదాపుగా 450మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తమ పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో పిల్లల తల్లిదండ్రులు డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా తీసుకుంటున్న ఆ ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యం మా పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన, అర్హులైన ఉపాధ్యాయులు అన్ని సౌకర్యాలు ఉన్నాయంటూ ఆర్భాటాలు ప్రచారాలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులతో నమ్మ పలుకుతూ, వారిని నమ్మించి స్కూళ్లలో విద్యార్థులను చేర్చుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు బాగుంటుందని మంచి మార్కులు, ర్యాంకులు వస్తాయని ఉన్నత స్థాయి విద్యను అభ్యసిస్తారని గంపెడాశలతో ఏవిఆర్ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే అక్కడ మాత్రం విద్యార్హతలు లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయిస్తున్నారని, చదువు మాత్రం అంతంత మాత్రమే అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లను పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం




పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధి కారులు స్పందించి నిబంధనలను అతిక్రమిస్తున్న ఏవిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

## బాలికలలో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో పోటీలు



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో బాలికల కోసం ప్రత్యేకమైన బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ పోటీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతిడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలలో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాగితాలు కొన్ని వ్యర్థదారాలు వంటి వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వారి వినూత్న సృష్టిని ప్రదర్శించిన ఈ పోటీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈకార్యక్రమంలో శ్రావణికుమారి, రత్నారెడ్డి, రహీమూన్, సుష్మల సమన్వయంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమాలు మహిళా సాధికారత, సమానత్వం ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆత్మవిశ్వాసం, విశ్వాసం జట్టు కృషిని ప్రోత్సహించే కార్యక్రమంతో జరుపుకోవడం మాకు గర్వకారణం అన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఏడుగురు డీబార్


పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 69 పరీక్షా కేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ సెకెండ్ ఇయర్ పరీక్షలో చూచిరాతకు పాల్పడిన ఏడుగురు విద్యార్థులను నిబంధనల మేరకు డీబార్ చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి గురువయ్య శెట్టి మీడియాకు తెలిపారు. 20,496మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 20,147మంది విద్యార్థులు హాజరు కాగా 328మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

## మహిళ చదువు ప్రతి ఇంటికి వెలుగు

– క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు


ర్యాలీలో పాల్గొన్న రిజిస్ట్రార్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** పురుషులు మహిళల చదువును ప్రోత్సహించినప్పుడే ఆమె చదువే ప్రతి ఇంటికి వెలుగు అవుతుందని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని యూనివర్సిటీ మహిళా సాధికార విభాగపు కన్వీనర్ డాక్టర్ అక్తర్ భాను ఆధ్వర్యంలో క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల విద్యార్థులు,అధ్యాపకులతో కలిసి ప్లకార్డులను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళ లేకపోతే మానవ మనుగడనే లేదనే విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వాన్ని గుర్తుంచుకుని మహిళల సంక్షేమానికి సహకరించాలని కోరారు. యూనివర్సిటీ పరిధిలోని అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో 80 శాతం వైద్యసేవలు అందుబాటులోకి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లో 80శాతం వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె ప్రకాష్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే అత్యాధునిక పరికరం లీనాక్ మిషన్ కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఓపి సేవలు,ఇన్‌పేషెంట్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, మరికొన్ని ఆపరేషన్ థియేటర్ పరికరాలు రావాల్సి ఉందని అవి వచ్చిన వెంటనే త్వరలో ఆపరేషన్ థియేటర్ సేవలు కూడా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వారు తెలిపారు.

## పెండింగ్ బకాయిలను చెల్లించండి

– డిఎస్‌డిఓ భూపతిరావు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** డిఎస్ఏ ఇండోర్ స్టేడియం వద్ద దుకాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డిఎస్‌డిఓ) భూపతిరావు బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు బుధవారం ఆయన దుకాణాల వద్దకు వెళ్లి యజమానులకు బకాయిల నోటీసులను అందచేశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా బకాయిలు చెల్లించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సూర్య

గురువారం | 06 మార్చి 2025

# ఏపీజిఈఏ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గురు రాజ పాఠశాల క్రీడా మైదానంలో మహిళాఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను గురు రాజా విద్యా సంస్థల డైరెక్టర్ షేక్షావాలి రెడ్డి ప్రారంభించారు. వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగినులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కొరకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని , ఈ పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా సంఘం కార్యాలయంలో ఈ నెల 8వ తేదీనశనివారం మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటుగా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని, అదే రోజు సాంస్కృతిక కార్యక్రమాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున, ప్రతి ఒక్కరూ శనివారం మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి యస్. తిరుపాలయ్యా, జిల్లా సహ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిలా ఉపాధ్యక్షులు ఫక్రుద్దిన్, విజయలక్ష్మి, సిటీ అధ్యక్షులు సత్యం, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. ప్రభావతమ్మ, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీవీ చొరవతో రోడ్డు నిర్మాణం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న తురేగల్ నజీర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి చొరవతో స్థానిక 2వవార్డులో రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని 2వ వార్డు టీడీపి ఇంచార్జి తురేగల్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బీవీ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో ప్రతి వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వార్డుల్లో గాని పట్టణంలో ప్రధాన రహదారులు గానిరోడ్డు వేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే బీవీ ఎమ్మిగనూరు పట్టణాన్ని స్మార్ట్ సిటీ గా తయారుచేసి తీరుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వాల్మీక రాజు సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేసి కెనాల్‌కు నీరు విడుదల

నీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ
డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎరువ ప్రసాద్ రెడ్డి



కేసీకెనాల్ లో నీటి ప్రవాహ దృశ్యం



డిసి చైర్మన్ ప్రసాదరెడ్డి

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** కేసి కెనాల్ రైతులకు నీరు తెప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు సుంకేసుల నుండి 1700క్యూసెక్కులు అలాగే మల్యాల నుండి 650క్యూసెక్కులు మొత్తం 2250క్యూసెక్కుల నీటిని కేసి కెనాల్‌కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విడుదల చేయించడం జరిగింది అని డబ్బ్యా కొత్తపల్లి డిసి చైర్మన్ ఎరువ ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చినమాట ప్రకారం పర్సనల్ గా కేర్ తీసుకొని కేసీకెనాల్ కు నీరు తీసుకోనివచ్చిన ఘనత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు దక్కుతుందని అయన అన్నారు భూమా కుటుంబం రైతుల పక్షపాతి అని రైతులకోసం అహర్నిశలు కృషి చేస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతుందని అది అందరికి తెలుసన్నారు కేసీ కెనాల్‌కు నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు ఎప్పటికి రుణపడి ఉంటామని వారు అన్నారు కేసీకెనాల్ కు నీరురాత్రి మండలంలోని డబ్బ్యా కొత్తపల్లి గ్రామానికి చేరు కున్నాయని అయన అన్నారు. కేసీకెనాల్ కు నీరు విడుదల చేయించి ఎండు తున్న పంటలకు ఊపిరి పోసి ఆదుకున్న ఎమ్మెల్యే అఖిలప్రియకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమం లో 7వ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ఎరువా ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంభాన్ని ఢీకొని మిరపలోడులో మంటలు




స్తంభం విరిగిపడిన దృశ్యం

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో అధిక లోడుతో కరెంట్ వైర్లను, విద్యుత్ స్థంభాన్ని ఢీకొని మిరప లారీలో మంటలు చెల్లరేగడముతో స్థానికులు గమనించి లారీలో ని ఎండుమిర్చి విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్తో మంటలు రావడంతో గ్రామస్తులు మంటలనుఅదుపులోకి తీసుకొని రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాజీపేట గ్రామానికి చెందిన రైతులు మిర్చి పంటను అమ్ముకోవడానికి లారీలో తరలిస్తుండగా అధిక లోడుతో విద్యుత్ స్తంభానికి ఉండే వైర్లను తగిలి ఈప్రమాదం సంభవించింది. అధికలోడు వాహనాలను గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. వెంటనే స్పందించిన కరెంట్ అధికారులను గ్రామ ప్రజలు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు ఈ ప్రమాదంఇండ్ల మధ్య సంభవించడంతో గ్రామస్తులు లారీ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు .ఏమి ప్రమాదం సంభవించకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# అక్రమంగా గరుసు, కొండ తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు..

మైనింగ్ జియాలజిస్ట్ రాజశేఖర్..
హొత్తి బెలగల్ కొండలను పరిశీలించిన మైనింగ్ అధికారులు..



హొత్తి బెలగల్ కొండలను పరిశీలిస్తున్న మైనింగ్ అధికారి రాజశేఖర్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని హొత్తి బెలగల్ గ్రామ సమీపంలోని 557 సర్వే నంబర్ లో 150 ఎకరాలలో కృష్ణాపురం కొండలు, తెల్లారాయి కొండల్లో గాలిమరల కంపెనీకి కొందరు నాయకులు అక్రమంగా గరుసును రాత్రి వేళల్లో తవ్వుతున్నారని మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా మైనింగ్ జియాలజిస్ట్ రాజశేఖర్,మండల ఆర్.ఐ బసవన్న గౌడ్,విఆర్వో అమరేష్ రెడ్డిల సమక్షంలో కృష్ణాపురం ఎర్ర రాతి కొండలు,హొత్తి బెలగల్ సమీపంలో ఉన్న తెల్ల రాతి కొండలను పరిశీలించారు. చాలా వరకు కొండలను తవ్వారని కొండల్లో గరుసు తవ్వకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని అన్నారు.కొండల్లో రాత్రి పూట జేసిబి, హిటాచి లతో పెద్ద పెద్ద టిప్పర్ లకు మట్టిని తరలించారని అలాగే కొందరు కొండలను చదును చేసి అక్రమించాలని చూస్తున్నారని అటువంటి వారిపై మైనింగ్ సెక్షన్ ల కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అయితే కొండల్లో తనిఖీలకు వచ్చిన అధికారులు రాత్రి ఎవరికి తెలియకుండా తనిఖీ చేశామని కానీ ఎటువంటి వాహనాలు దొరకాలేదన్నారు. గరుసు తవ్వకుంటే కొండలకు వేసిన రోడ్డు మార్గాలు,కొండల్లో జేసిబి లతో తవ్విన మట్టి గరుసు ఎవరు చేసినట్లు ఎవరిపై కేసులు నమోదు చేస్తారో చూడాలని దొంగల పడ్డ ఆరు నెలలకు పోలీసులు వచ్చినట్లు కొండల్లో గరుసు మొత్తం తవ్వినాక మైనింగ్ అధికారులు వచ్చి తూతూ మంత్రంగా పరిశీలించి వెళ్లారు.

# 8న అన్ని న్యాయస్థానాల్లో లోక్అదాలత్

★ రాజీపడదగిన సివిల్, క్రిమినల్, ప్రిలిమిటేషన్ కేసులు పరిష్కరించుకోండి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్ :** జాతీయ, రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల8వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని అన్ని న్యాయస్థానాల్లో లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి తెలిపారు. అన్ని న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు అందరూ ఉపయోగించుకోవాలని, తమతమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని వారు కోరారు.

# వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపిడిఓ

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** అందరికీ విద్యనందించాలనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాల్‌పోస్టర్లను ఎంపిడిఓ శ్రీనివాసులు బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వాలంటరీ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ నిరక్షరాసులను అక్షరాసులుగా తయారు చేయాలని ప్రతిఒక్కరు చదవడం,రాయడం నేర్చుకునేలా వాలంటరీ ఉపాధ్యాయులు చూడాలని ఈ అవగాహన పోస్టర్లను గ్రామాల్లోని సచివాలయాలు,పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలలో అతికించాలని తెలిపారు. ఏపిఎం వెంకటరామిరెడ్డి,సిసిలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు 250 మంది విద్యార్థులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మార్చి 17 నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రమైన ఏపీ మోడల్ స్కూల్‌ను డిపార్ట్‌మెంట్ అధికారి సుధాకర్‌రావు, పరీక్షల చీఫ్ నరసింహుడు, ఎంఈవో ప్రతాప్‌రెడ్డిలు బుధవారం పరిశీలించారు. ఈ కేంద్రంలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన బెంచీలు, తాగునీరు, విద్యుత్, మరుగు దొడ్లు లాంటి సౌకర్యాలపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## చెత్త రహిత పట్టణమే లక్ష్యం..మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ

**నందికొట్కూరు, మేజర్ న్యూస్ :** నందికొట్కూరు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యన్నీ చేరుకోవాలంటే పట్టణ ప్రజలు ప్రతిఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ పిలుపునిచ్చారు .ఈ అంశం పై బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణాన్ని చెత్త రహిత(జిఎఫ్ సి) ,బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత (ఓడిఎఫ్ ప్లస్ ) గా అన్ని వార్డులను తీర్చిదిద్దుతామని అన్నారు.చెత్త ఆరుబయట వేయకుండా తడి ,పొడి చెత్తలుగా విడదీసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేసి మీ వంతు సహరించాలని కోరారు. ఆరుబయట మల,మూత్ర విసర్జనను విస్మరించి ,మునిసిపాలిటి లో గల కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్స్‌ని వినియోగించుకోవాలని అన్నారు. ఇందుకు విరుద్ధంగా చెత్తను బయటపడవేసినా, ఆరుబయట మల,మూత్ర విసర్జన చేసిన అందుకు జరిమానా విధించబడునని తెలియజేసారు.

## ఢిల్లీ సిఎం కార్యాలయంలో డా.బి.ఆర్ అంబేద్కర్ ,భగత్ సింగ్

# ఫోటోలను తొలగించడం దారుణం

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో డా.బి ఆర్ అంబేద్కర్, స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఫోటోలను తొలగించడం దారుణమని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మదిలేటి, పద్ధతి రామసుబ్బయ్య మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ .దస్తగిరి తీవ్రంగా ఖండించారు. బుధవారం బేతంచర్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని అన్నారు.చర్చిలపై మసీదులపై దాడులు చేస్తూ అన్నదమ్ముల వలే ఉన్న దళితులను విడదీయాలని చూస్తుందని విమర్శించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భగత్ సింగ్ ఫోటోలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహాసభ జిల్లాఅధ్యక్షులు కొప్పెర రాజేంద్ర బనగానపల్లె మండల అధ్యక్షులు శివుడు ఆనందరావు సుధాకర్ స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# వలసలు నివారించండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పనులు 200 రోజులు పని దినాలు కల్పించి వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్నారు. బుధవారం జిల్లా డీఆర్‌వో రాము నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ హామీ ఉపాధి పథకం పనులలో రాజకీయ జోక్యం ఎక్కువైనందు వలన కార్మికులకు పనులు దొరకడం లేదన్నారు. దీంతో ఇతర ప్రాంతాలకువలసలు వెళ్తున్నారన్నారు. జిల్లాలోని పలుప్రాంతాల నుంచి గుంటూరు లాంటి ఇతర పట్టణాలకు పిల్ల, పాపలతో వలస బాటపట్టారన్నారు. వలసలను నివారించి ఉపాధి హామీ పథకం అమలు అయ్యేలా చేసి రూ. 700వేతనం మంజూరు చేయాన్నారు.

# పిఆర్‌టియు శ్రేణుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాస నాయుడు విజయం సాధించడంతో పి ఆర్ టి యు ఉపాధ్యాయులు బుధవారం సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి కేక్ కట్ చేసిసంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్ర సంఘాల సహకారంతో ఈ గెలుపు సాధ్యమైంది అన్నారు. 12 వ పిఆర్‌సి అమలు చేయాలని తక్షణమే ఐఆర్ 30% ప్రకటించాలని,పెండింగ్ డీఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయ రెడ్డి, జిల్లా నాయకులు ఓబుళపతి, హరినాథ్ రెడ్డి, సుబ్బరాయుడు, రవి ప్రకాశ్ రెడ్డి , దాదా పీర్,నబి సాహెబ్ , రవిశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,దస్తగిరి లక్ష్మయ్య, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసర పడతాయని కోటేకలు శ్రీ సద్గురు భీమరాయ స్వామి మఠం పీఠాధిపతి వి.నరసింహస్వామి పేర్కొన్నారు. స్థానిక కోటికల్ జడ్పీ హై స్కూల్ విద్యార్థులకు ఫుట్ బాల్ జర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. విద్యార్థులు కూడా క్రీడల్లో రాణించిఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమన్న, ఉపాధ్యాయులు ఉమాపతి, విజయలక్ష్మి, గంగాధర్, రమేష్, మల్లికార్జునరెడ్డి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఆగవెలిలో వైభవంగా బోనాల ఉత్సవం





**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆగవెలి గ్రామంలో బుధవారం వెలిసిన శ్రీ పెద్దమ్మ దేవర ఉత్సవాలు రెండు రోజులుగా సాగుతున్నాయి.అలాగే శ్రీ సుంకులమ్మ, శ్రీ కర్రెమ్మ,శ్రీ మారెమ్మ,శ్రీ రాములమ్మ దేవర ఉత్సావాలు ఘనంగా నిర్వహించారు.నిర్వహించిన బోనాల ఉత్సవానికి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని బోనం సమర్పించారు.ఆగవెలి గ్రామంలో దేవర ఉత్సవాలలో గ్రామ ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించడంతో ఆగవెలి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కేసీ కెనాల్‌కు నీరు విడుదల

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



నీటిని విడుదల చేసిన దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో బుధవారం అధికారులు కేసీకెనాల్‌కు నీటిని విడుదల చేశారు. కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆందోళన వద్దని ఎమ్మెల్యే అఖిలప్రియ మంగళవారం రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటప్రకారం బుధవారం సుంకేసుల నుండి 1700 క్యూసెక్కులు,అలాగే మల్యాల నుండి 650 క్యూసెక్కులు మొత్తం 2250 క్యూసెక్కుల నీటి నీ కేసీ కేనాల్ కు విడుదల చేయడం జరిగింది.కెసి కెనాల్‌కు నీరు రావడంతో రైతులుఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు ఎప్పటికీ రుణపడి ఉంటామని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు తెలిపారు.

# యాగంటి క్షేత్రంలో సంయుక్త కలెక్టర్ దంపతుల పూజలు



చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బుధవారంనాడు యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ విష్ణుచరన్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు వారిని సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఆలయ ఈ.ఓ చంద్రుడు, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** మార్చి 8నఅంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డి.ఎస్.పి కె ప్రమోద్ ఐపీఎస్ నేతృత్వంలో విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించారు .స్థానిక విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో బుధవారం డి.ఎస్.పి ప్రమోద్‌తో పాటు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష, విశ్వశాంతి హై స్కూల్ కోఆర్డినేట్ మేడం వరలక్ష్మి, లాయర్ తిరుపాల్ రెడ్డి సభా వేదికగా కార్యక్రమం నిర్వహించారు. మహిళ సాధికారతకోసం వ్యాసరచన పోటీలు, వకృతత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.వ్యాసరచన పోటీలలో లింగ సమానత్వం మరియు పితృస్వామ్య నిబంధనలను ప్రోత్సహించుటలో మగవారి ప్రమేయము,ఆవశ్యకత అనే అంశం,వకృత్వ పోటీలలో డిజిటల్ మాధ్యమాల ద్వారా వచ్చే ప్రమాదాలనుండి మహిళా వ్యక్తిగత గోప్యత రక్షణ యొక్క ఆవశ్యకత,ఆత్మరక్షణ ఒక ఎంపిక కాదు ఒక అవసరం,పనిచేసే ప్రాంతంలో మహిళలకురక్షణ ,మౌన వేధింపులను అతిక్రమించుట లేద అధికమించుట,బహిరంగ ప్రదేశంలో మహిళా రక్షణ సమస్యలు, పరిష్కారములుమహిళా రక్షణకు భరోసా కల్పించుటలో మగవారి పాత్ర, చిత్రలేఖనం,లింగ సమానత్వం మొదలైన కార్యక్రమాలునిర్వహించారు.వివిధ పాఠశాల మరియుకళాశాలల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారించండి-ఆర్డబ్లీవ్ఎస్ డిఈ. శ్రీనివాసులు

**-గ్రామాలను సందర్శించిన మండల నోడల్ అధికారిణి, ఎంపీడీఓ. ఆర్డబ్లీవ్ఎస్. ఏఈ.**



కొత్తకోట గ్రామంలో త్రాగునీటిని పరిశీలిస్తున్న అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వేసవికాలంలో గ్రామంలో నీటిఎద్దడి తేలేత్తకుండా నివారించాలని ఆర్డబ్లీవ్ఎస్ డిఈ. శ్రీనివాసులు అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వేసవిలో గ్రామాలలో నీటి ఏద్దడికి ముందస్తు చర్యలు తీసుకోవాలన్న ఆదేశాల మేరకు ఆర్డబ్లీవ్ఎస్.డిఈ శ్రీనివాసులు బుధవారం మండల నోడల్ అధికారిని శ్యామలమ్మ, ఎంపీడీఓ.రాణెమ్మ, ఆర్డబ్లీవ్ఎస్ ఏఈ గోనెనాయక్ మండలంలోని కొత్తకోట గ్రామంలో పర్యటించారు. ముందుగా కొత్తకోట గ్రామ సచివాలయంను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి,గ్రామంలో పరిశుభ్రత,త్రాగునీటి సమస్యలపై స్వయంగా ప్రజలనడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా కొన్ని విధులకు వెళ్లి కొళాయి నీటిని పరిశీలించారు. గ్రామంలో త్రాగునీటీ ఎద్దడి తేలేత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వాటర్ హెడ్ ట్యాంక్ లను సుభ్రపరచాలని, క్లోరినేషన్ లేని నీటిని అందించాలని సచివాలయ అధికారులకు సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. కొందరు సచివాలయం అధికారుల తీరు మారడంలేదని సమయపాలన పాటించడం లేదని అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని మండల నోడల్ అధికారిని హెచ్చరించారు.ఈ కార్యక్రములో ఆర్డబ్లీవ్ఎస్, డిఈ. శ్రీనివాసులు, మండల నోడల్ అధికారిని శ్యామలమ్మ, ఎంపీడీఓ రాణెమ్మ, ఆర్డబ్లీవ్ఎస్ ఏఈ. గోనెనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత – ఈ.సి.సి.ఈ

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** దినోత్సవం సందర్భంగా పిల్లల సంరక్షణ బాధ్యత తల్లిదని బనగానపల్లె శిశుసంక్షేమ శాఖ సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని అంగన్‌వాడి 6వ సెంటర్‌లో గర్భవతులు, బాలింతలకు బుధవారం ఈ.సి.సి.ఈ థీమ్ సంఖ్య మరియు సృజనాత్మకథ దినోత్సవం భాగంగా మేధాభివృద్ధి మరియు గణితాభివృద్ధి ఎలాగున్నది ఆటలు, పాటలు, కబుర్లు, కథల ద్వార పిల్లలు నేర్చుకున్న వాటిపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పిల్లల సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఉమామహేశ్వరి సూపర్‌వైజర్ చిట్టెమ్మ మాట్లాడుతూ తక్కువ బరువు ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతారని పిల్లలు తక్కువ బరువు ఉండకుండా చూసుకునే బాధ్యత ప్రతి తల్లీది అన్నారు. గర్భవతులు ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని తెలిపారు. పిల్లలు బరువు తక్కువగా ఉండటం వలన బుద్ధి మాంద్యం, కంటిచూపు లోపం, తదితర అనారోగ్యం గల పిల్లలు జన్మిస్తారని కావున ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మించాలంటే ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకుంటే తల్లితోపాటు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు. గర్భవతులు డాక్టర్లు చెప్పే సలహాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రమాదేవి, ఆయా చిన్నమ్మ, ఎ.ఎన్.ఎం గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఒ

# మహిళలు ఆర్గానిక్ ప్యాడ్స్ వినియోగించాలి..!



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఋతుస్రావం సమయంలో మహిళలు బయోడిగ్రేడబుల్ కానీ రసాయన శానిటరీ ప్యాడ్‌లను వినియోగిస్తే అనారోగ్యానికి గురికావడంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆర్ డబ్ల్యుఎఫ్ సంస్థ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ సంధ్య రాణి హెచ్చరించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో పొదుపు మహిళలకు ' నారీకి రక్ష – దేశ్ కి సురక్ష ' 'ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ' పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ లో లభించే వాణిజ్య శానిటరీ ప్యాడ్స్‌లో వాడే థాలెట్, ప్లాస్టిక్, రేయాన్, సెల్యులోజ్ జెల్ తో పాటు ఇతర బ్లీచింగ్, రసాయన సింథటిక్ ఫైబర్లు మహిళల ఆరోగ్యాన్ని హరిస్తాయన్నారు. వీటిని మహిళలు వాడితే చర్మ వ్యాధులతో పాటు అండాశయ, సర్వైకల్ వంటి పలు క్యాన్సర్లు, థైరాయిడ్, హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, తదితర రుగ్మతల బారిన పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వాణిజ్య శానిటరీ నాప్కిన్స్ బయోడిగ్రేడబుల్ కానందున వాడిపడేసే ఒక శానిటరీ ప్యాడ్ భూమిలో కుళ్ళిపోవడానికి 500 నుండి 800 సంవత్సరా లు పట్టవచ్చునని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. అందుకే మహిళలు ఋతు సమయ ంలోఆరోగ్యవంతమైన,పర్యావరణ అనుకూలపదార్థాలతోతయారుచేసే ఆర్గానిక్(సేంద్రియ) ప్యాడ్స్‌ను వినియోగించాలని సూచించారు. అంతే కాకుండా ఈ సేంద్రియ ప్యాడ్స్ సులభం గా భూమిలో కొద్ది నెలల్లోనే కుళ్లిపోయి పర్యావరణానికి హాని కలిగించని వెల్లడించారు. మహిళలు మార్కెట్లో లభించే రసాయనాలతో కూడిన ప్యాడ్స్‌ను వినియోగించకుండా సేంద్రియ ప్యాడ్స్‌ను వినియోగించాలని కోరారు.ఎన్ఎస్ఎస్ డివిజనల్ అధికారి జోనాథ న్ విక్లీఫ్,మెప్మ టీపీఆర్‌వోజయవర్ధన్, సీవోలలిత,సీనియర్ అసిస్టెంట్, మెప్మా సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి

**కోసిగి మేజర్ న్యూస్:** అర్లబండ సహకార సంఘంలో తీసుకున్న రుణాలును సకాలంలో చెలించాలంటూ డిజియం నాగిరెడ్డి తెలిపారు.బుధవారం కోసిగిలోని అర్లబండ సహకారసంఘం బ్యాంక్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో రికార్డులను పరిశీలించి రుణాలపై సి.ఓ. రవి సిబ్బందితో చర్చించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సొసైటి అభివృద్ధికి సహకరించినట్లు ఉంటుందని రైతులకు సూచించారు. కనీసం వడ్డీకూడా కట్టకపోతే మొండి బకాయిలు కింద నమోదు చేసుకొని నోటీసులు అందజేయడం జరుగుతుందన్నారు. వాటితోపాటు ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందన్నారు. అర్లబండ సహకార సంఘం బ్యాంకులో 3008 మంది మెంబర్స్ ఉన్నారని 824 మంది రైతులు అప్పులు తీసుకున్నారని సంఘం మేనేజర్ మహబూబ్‌భాష, పిఐటి విజయ్‌భాస్కర్ అన్నారు. అలాగే మొండి బకాయిలు వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

### శ్రీ రాఘవేంద్ర స్వామికి టీటీడీ తరపున

# పట్టువస్త్రాల సమర్పణ

### – టీటీడీ డిప్యూటీ ఈఓకు పీఠాధిపతి ఆశీర్వాదం





మఠంకు పట్టువస్త్రాలను తీసుకొస్తున్న ఈఓ

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి వారి గురువైభోత్సవాల సందర్భంగా డిప్యూటీ ఈఓ లోకనాథ్ టీటీడీ శ్రీవారి పట్టు వస్త్రాలను బుధవారం శ్రీ మఠం పీఠాధిపతికి సమర్పించారు. ముందుగా టీటీడీ వారు తీసుకొచ్చిన పట్టువస్త్రాలను శ్రీ మఠం నుంచి మంగళవాయిద్యాలతో, వేద మంత్రోశ్చరణలతో ఊరేగింపుగా శ్రీ మఠంకు తీసుకొచ్చారు. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి పట్టువస్త్రాలను రాఘవేంద్రస్వామి మూలబృందావనం వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథ్‌కు శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మఠం ఎఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్, ఐపి నరసింహాస్వామి, వ్యాసరాజాచార్, మఠం సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### – త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



సిఐతో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. బుధవారం నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఎస్పీ రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో సీజ్ అయిన వాహనాలను పరిశీలించి వాటిని త్వరగా డిస్‌పోజ్ చేయాలని సిఐ శేషయ్యను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పట్ల పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్టేషన్‌కు వచ్చే బాధితులకు వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబూ ప్రసాద్,ఎస్ఐ మన్మథ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.



స్టేషన్‌లోని పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

# మల్లన్న హుండీ ఆదాయం రూ.5.69 కోట్లు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు.భక్తులు గత 16 రోజులలో సమర్పించిన కానుకల్లో రూ.5,69,55,455 నగదు రాబడి తోపాటు 87 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం,5 కేజీల 850 గ్రాముల వెండి ఆదాయంగా చేకూరుంది.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 885,యూఏఈ దిర్హామ్స్ 105,యూకే ఫౌండ్స్ 80, సింగపూర్ డాలర్లు 2,కెనడా డాలర్లు5 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు,సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

### కేసీ కెనాల్ ఆయకట్టుకు

# విఘాతం కలిగించవద్దు

### – ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నీటిని నిలిపుదల చేయవద్దు – ఎంపి శబరి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల ఆపవద్దని నీటి విడుదల ఆపితే కేసీకెనాల్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని, ఆయకట్టు రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. కర్నూలు, కడప జిల్లాల పరిధిలో కేసీకెనాల్ ఆయకట్టు కింద రైతులు రబీ సీజన్‌లో సుమారు 90 వేల ఎకరాలు పంటలు సాగు చేస్తున్నారని, ఈ పంటలకు ఏప్రిల్ 30 వరకు నీరు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. కృష్ణానదిలో నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కాలువలో నీటిని విడుదల ఆపాలనుకోవడం సరికాదని అన్నారు. రబీసీజన్ పంట చివరి దశకు వచ్చిందని, నీటిని నిలువుదల చేయడంతో సాగు చేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

### న్యాయవాదులు అంకితభావంతో

# పని చేయాలి

### – బార్ అసోసియేషన్‌లో నూతన సభ్యుడిగా న్యాయవాది తుగ్గలి నాగేంద్ర



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** న్యాయవాద వృత్తిలోకి వచ్చే జూనియర్ న్యాయవాదులు అంకితభావంతో కృషి చేస్తే వృత్తిపరంగా రాణిస్తారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు, సత్యనారాయణ, తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి, నాగేష్, రమేష్ బాబు, మల్లికార్జున, కృష్ణయ్య సూచించారు. బుధవారం పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామానికి చెందిన తుగ్గలి రంజిత్ కుమార్ అనే యువ న్యాయవాది పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్‌లో నూతన సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాదులు రెగ్యూలర్ గా కోర్టుకు హాజరై, కేసుల పట్ల విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. న్యాయవాదులు నిత్యా విద్యార్థులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నరసింహాయ్య, మహేష్, బాలభాష, మధుబాబు, సుధాకృష్ణ, భాస్కర్, రాజశేఖర్, వాసు, అరుణ్ కుమార్, జగ్గలి రవికుమార్, తలారి రవి కుమార్ పాల్గొన్నారు.

# నగరంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తాం

### – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎటిబిసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బంగారుపేట ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ లీగ్ పోటీలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని అన్నారు. బంగారు పేటకు చెందిన నీలి షికారులు నిర్వహిస్తున్న బిపిసిఎల్ పోటీలకు స్థానికులే కాకుండా మహారాష్ట్ర , కర్ణాటక వంటి ప్రాంతాల నుంచి కూడా క్రీడాకారులు కర్నూలుకు వచ్చి ఆడడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఎవరితో సహకారం తీసుకోకుండా ఎంతో క్రమశిక్షణతో నాలుగు సంవత్సరాలుగా ఈ పోటీ నిర్వహిస్తుండడం చిన్న విషయం కాదన్నారు. టీజీ భరత్ ప్రీమియర్ లీగ్ పేరుతో కర్నూలు నగరంలో ఇలాగే తాము కూడా పోటీలు నిర్వహించి యువతకు ప్రోత్సాహకాన్ని అందిస్తామని టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని ఒక్కో వార్డుకు ఒక్కో జట్టుగా తయారు చేసి క్రీడల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విఠల్ శెట్టి, బంగార పేట ప్రీమియర్ లీగ్ ఆర్గనైజర్లు సురేష్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మ గంజల్ల బడేసాహెబ్ స్వాముల వారి
331 వ ఉరుసు మహోత్సవ ఆహ్వానము
స్థలం : గంజహళ్ళి గ్రామం, గోనెగండ్ల మండలం, కర్నూలు జిల్లా





ఆహ్వానించువారు : దర్గా డెవలప్‌మెంట్ & వెల్ఫేర్ సొసైటి, రిజిష్టర్ నం : 163/2016 గంజిహళ్ళి గ్రామం
అందరూ ఆహ్వానితులే...
శ్రీవారి గంధం : తేది: 05-03-2025 బుధవారం
శ్రీవారి ఉరుసు : తేది: 06-03-2025 గురువారం
శ్రీవారి జియారత్ : తేది: 07-03-2025 శుక్రవారం
ముఖ్య విన్నపము :
ప్రతి గురువారం మరియు అమావాస్య రోజులలో దాతలు ఇస్తున్న చందాల సహకారంతో భక్తులకు అన్నదానం జరుపబడుతున్నది.
కావున దాతలు అన్నదానము మరియు దర్గా అభివృద్ధి కార్యక్రమాల కొరకు తమ చందాలు దర్గా కమిటీ వారికి చెల్లించి తగిన రశీదు పొందగలరు.
అలాగే పుట్టినరోజు, పెళ్లిరోజు మొదలగు శుభకార్యాల సందర్భంగా కూడా దాతల పేరు మీద దర్గాలో ప్రతి గురువారం భక్తులకు అన్నదానము జరిపే సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి.
– దర్గా మేనేజ్‌మెంట్ & మెయింటెనెన్స్ కమిటి